TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

29.03.2014
హైద్రాబాద్

# టిఆర్‌సి చర్చ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 29.03.2014, శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్ లోని చంద్రం భవన్‌లో ఈ వారం **"ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ తీరుపై-టిజెఎసి కో-ఛైర్మన్, టివివి ఛైర్మన్ శ్రీ మల్లేపల్లి లక్ష్మయ్యగారి తో ముఖాముఖి"** అనే అంశంపై 115వ చర్చా కార్యక్రమం జరిగింది.

ఈరోజు ప్రస్తుత పరిస్థితిలో తెలంగాణ విభజనపై విభిన్నంగా రెండు వాదనలు వస్తున్నాయి. ఒక వైపు తెలంగాణ ప్రజలేమో ఆంక్షలతో కూడిన తెలంగాణ వచ్చిందని, సంపూర్ణ తెలంగాణ రావాల్సి ఉందని అంటుంటే, అటువైపు విభజన రాజ్యాంగబద్ధంగా విభజిమచలేదు, తెలుగు జాతిని అవమానించారు, ఇది దుర్మార్గం అని అంటున్నారు. పవన్ కళ్యాణ్ పవనిజం పేరుతో జనసేన పార్టీలో ముందుకు వస్తూ, కొస్తాంధ్ర ఆధిపత్యాన్ని భవిష్యత్‌లో తెలంగాణలో కొనసాగించడానికి తెలంగాణ ప్రాంతాన్ని వలస కాలనీగా మార్చిన చంద్రబాబు, వెంకయ్య నాయుడు ఈరోజు పవన్ కళ్యాణ కలసి ఒక దోపిడీ ప్రక్రియను కొనసాగించడం కోసమే అనేది మనం అర్థం చేసుకోవాలి. తెలంగాణ నాయకులు ఇంకా పరాన్న జీవులుగానే ఉంటున్నారు. తెలంగాణ నాయకులు ఇంకా ఆంధ్ర ఆధిపత్యంలో బతుకుతున్నారు తప్ప, వాళ్ళు ఆత్మగౌరవంతో పాలించే లక్షణాలు ఇంకా రాలేదు. తెలంగాణ రాష్ట్రాన్ని వ్యతిరేకించినవారే ఇవాళ తెలంగాణలో బిసి ఎజెండాను తెస్తున్నారు. మన రాజకీయ నాయకులు ఇప్పుడైనా ఒక్కసారి ఆలోచించుకోవాలి.

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినందుకు సోనియా గాంధీని ఒక ద్రోహిగా చూడడం, మరోవైపు ఈ ఉమ్మడి రాజధాని ప్రక్రియ, ఉమ్మడి న్యాయ వ్యవస్థ లాంటివన్నీ కూడా ఇంకా దోపిడీ కొనసాగించే ప్రయత్నమే. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే ఒక లక్షా యాభై వేల మంది ఉద్యోగులు ఆంధ్రకు వెళ్ళవలసి ఉంటుంది అని అన్నారు. అంటే అక్రమంగా ఇంతమంది ఉద్యోగులూ తెలంగాణలో ఉన్నారని అర్థం. కాబట్టి హైద్రాబాద్ చుట్టూ ఉన్న ఆస్థులు, అక్రమ భూములపై ఆధిపత్యం, వీటిని కాపాడుకునే ప్రక్రియలో భాగమే. పవన్ కళ్యాణ్ అనే వీధి రౌడీని భౌతిక శక్తిగా ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉంది. కాబట్టి మనమంతా చాలా జాగ్రత్తగా ఉండాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తంగా రెండు కులాలు ఆధిపత్యం నడుస్తూ వచ్చింది. ఈ రోజు ఆ ఆధిపత్యం కాపాడుకోవడానికే ఈరోజు నాగార్జున వెంకయ్య అండలో మళ్ళీ దోపిడీ చెయ్యడానికి చేసే ప్రయత్నంలో భాగమే.

తెలంగాణలో తెలుగు సినిమా చరిత్రను చూస్తే మొత్తం కమ్మ కులానికి చెందిన సంస్కృతిని సినిమాగా తీసుకువచ్చారు. ఇందులో ఎక్కడా వేరే కులాలు కన్పించవు. తెలంగాణవారైతే అసలు కన్పించరు. ఎంతో నైపుణ్యం ఉన్నవారిని కూడా అణచివేశారు. ఈరోజు మీడియా తీరు మొత్తంగా ఒక దుర్మార్గపు పని చేసింది. రేపు కూడా తెలంగాణవైపు ఉన్నాం అని చెప్తూనే తెలంగాణ నాయకులను బజారుకీడుస్తాయి. తెలంగాణ మీడియా కూడా చాలా పరిమితులకు లోబడి పని చేస్తుంది. పరిమితులు లేవని అనుకోవద్దనేది నా అభిప్రాయం అని మల్లేపల్లి లక్ష్మయ్యగారు వివరించారు.

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

తెలంగాణ ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధంగ జరిగిందనే కేసులు నిలబడవు. ఇక్కడ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం కల. ఎందుకంటే తెలంగాణ ద్రోహ చరిత్ర తెలుగుదేశం పార్టీకి ఉంది. దాన్ని మనం తెలంగాణ పార్టీగా మనం పరిగణించడంలేదు. బిజెపి మద్దతు లేనిదే తెలంగాణ వచ్చేది కాదు. తెలంగాణలో బిజెపి , టిడిపితో పొత్తు ఉండవద్దు అనేది తెలంగాణ ప్రజల అభిప్రాయం అని ప్రముఖులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా శ్రీ మల్లేపల్లి లక్ష్మయ్యగారు జవాబులు చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రొ. ముత్యం రెడ్డి, జగన్‌రెడ్డి, బోనాల ప్రకాష్, పూజారి నర్సింగరావు, నరేందర్ పద్మశాలి, పిట్టల శ్రీశైలం, కొమ్మిడి నర్సింహా రెడ్డి, టిఆర్‌సి ఛైర్మన్ ఎమ్. వేదకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
తెలంగాణ రిసోర్స్ సెంటర్